# యావజ్జీవ ఖైదీ చేసిన హత్యలు

1963 జనవరి నెల రెండవతేది.

రావాల్పిండి సెంట్రల్ జైలులో ఖైదీలు తిరగబడి, నేరుగా జైల్ల సూపరిండెంట్ మీద దాడి చేసారు. అయితే ఆరోజు అప్రమత్తతో ఉన్నందున కాల్పులు జరిపి సిబ్బంది ఇద్దరు ఖైదీలను చంపేసి తనన కాపాడగలిగారు అని సూరిండెంట్ రిపోర్టు తయారుచేసుకున్నాడు. ఆరోజు తను సాధారణంగా మధ్యాహ్నం సమయంలో ఖైదీల భోజనాలు పర్యవేక్షించడానికి ఎలాంటి సిబ్బంది సాయంలేకుండా వెళ్ళబోయాడు. ఈలోగా ఖైదీ నంబర్ 303 తనకో రహస్యం అందించాడు. ఈరోజు ఖైదీలు దాడిచేసి తనను హత్యచేసే ప్రయత్నంలో ఉన్నారని దాంతో తను సిబ్బందిని సమకూర్చుకుని మరీ పర్యవేక్షించాడు.

ఊహించని విధంగా ఖైదీలు వండే పాత్రలతో మండే చెరకు కట్టెలతో దాడి మెరుపు వేగంతో చేసారు. ముందే చెప్పడంవలన సిబ్బంది తుపాకులకు పనిచెప్పి ఇద్దర్ని కాల్చేసి ఖైదీల్ని భయభ్రాంతుల్ని చేసి సెల్ లోకి నెట్టి తాళాలు వేయగలిగారు. ఊహిస్తే పరమ భయంగా తోచింది సూపరిండెంట్‌కు.

టేబిల్ మీద బజ్జర్ నొక్కాడు. సెల్యూట్ చేసి నిలబడ్డాడు సెంట్రీ. నెంబర్ 303ను ఇతర ఖైదీల దృష్టిపడకుండా తీసుకురా! అని చెప్పి పంపాడు. క్షణాల్లో ఆ ఖైదీ తీసుకురాబడ్డాడు. సన్నగా కృశించిన దేహంతో నిలబడ్డాడు ఆ యువఖైదీ.

"నీ కారణంగా నేను బ్రతికాను. లేకుంటే చచ్చేవాడ్ని. నన్ను అందరి ఖైదీల్లో చంపాలి అనుకోకుండా రక్షించావెందుకు" అని సూరిండెంట్ ప్రశ్నించాడు.

"మిమ్ముల్ని చంపితే ఖైదీల సమస్యలు తీరవు. అదివారి మూర్ఖత్వం పైగా మీరు యువ ఆఫీసర్. మీకు బ్రతికేందుకు అవకాశం ఉంది. ఎందుకో మీరంటే జాలిపడి ఖైదీల కుట్ర తెలిపాను" అని వినయంగా చెప్పాడు నెంబర్ 303.

"నాకు చేసిన ఈ సాయానికి నీకు ప్రత్యుపకారం చేయాలని ఉంది. అయితే నీవు యావజ్జీవ ఖైదీవి పైగా స్వంత భార్యనే చంపిన కఠిన హృదయుడవు. నిన్ను ఈ ఖైదీ బ్రతుకునుంచి రక్షించలేను" అని సూపరిండెంట్ ఆలోచనలో పడ్డాడు.

"సార్! నా భార్య ముగ్గురితో వ్యభిచారం చేయగా చూసి చంపేసాను. ఇదే ప్రాసికూష్యన్ నా మీద ఆరోపించింది. నేను అంగీకరించాను. యావజ్జీవం శిక్షలో ఉన్నాను. నాకు ఎలాంటి కోరికలు లేవు. అయితే ఉన్న ఒకే ఒక కోరిక మీతో బాటు వారానికి మూడుసార్లు మసీదులో నమాజ్ చేయాలని ఉంది.నాయా జీవితాన్ని దేవునికిఅంకితమిస్తాను" అని నెంబర్ 303 చెప్పాడు.

"మాద్దాం" అన్నాడు సూపరిండెంట్.

• • • • • •

నెంబర్ 303 నమాజ్ కోసం మసీదుకు రావడం. రెండు గంటలపాటు మసీదు ఆవరణలో మౌనంగా కూర్చోవడం ఆపైన సూపరిండెంట్‌తో జైలులోకి వెళ్ళిపోవడం మే నెల చివరి సరికి నలభై ఎనిమిదవ సారి మసీదుకు రాగలిగాడు. ఎప్పుడూ ఏదో పోగొట్టుకున్నట్లు ఎవరితో కలవకుండా ఉండేవాడు.

జూన్ మొదటి వారంలో మసీదు వెనుక కార్లు పార్కింగ్ చేసేచోట క్రిమినల్ లాయర్ యూసఫ్ పిస్తోలుతో కాల్చబడి చనిపోయాడు. హంతకుడి కోసం పోలీసులు తీవ్రంగా వెదికారు. జాగిలాలను రంగంలోకి దించితే అవి సెంట్రల్ జైలులోకి పరుగులు తీసాయి. పోలీసులు అత్యంత పటిష్ఠమైన ఆ జైలులో ఖైదీలు బయటికి వచ్చి హత్యచేసి వెళ్తారా! పొరపాటు అని నిర్ధారించుకుని జాగిలాలు తప్పుత్రోవ పట్టాయి అని వెనుదిరిగారు.

ఆగస్టు మొదటి వారంలో అదే మసీదు వెనుక కార్ల పార్కింగ్ చోట హోటల్ యజమాని యాకూబ్ పిస్తోలుతో కాల్చబడి మరీ చంపబడ్డాడు.

పోలీసులు రంగ ప్రవేశం చేసారు. జాగిలాలు వాసన పసిగట్టి మరల సెంట్రల్ జైలువైపు పరుగులు తీసాయి. పోలీసులు ఈ వైపరీత్యం ఏమిటా? అని ఈసారి కొట్టి పారెయ్యకుండా ఆలోచనలో పడ్డారు. హంతకుడు సిబ్బందిలో ఒకడా లేక ఖైదీల్లో ఒకడా ఏమైనా లోపలికి వెళ్తే తెలుస్తుందని లోపలికి ప్రవేశించారు. జాగిలాలు జైలుకు ఒక మూలగా ఉన్న సెల్ వైపు పరుగులు తీసి నెంబర్ 303 ఉన్న సెల్ గజాలపై దుమికి భయంకరంగా అరవసాగాయి.

అప్పటికే జైలు అయోమయంలో పడింది. మొత్తం ఖైదీలు సిబ్బంది ఊహించని విధంగా అలా నోళ్లు వెళ్లబెట్టి చూడసాగారు. దుప్పటి కప్పుకుని నిద్రపోతున్న నెంబర్ 303 జాగిలాల అరుపులకు లేచి భారంగా చూసాడు. అప్పటికే జ్వర పీడితుడై ఉన్నాడు. అతని స్థితి చూసాక పోలీసులు మరోమారు జాగిలాలు పొరపడ్డాయి అని అనుకొని వెనుదిరిగారు.

••• •••

సూపరిండెంట్‌కు బదిలీ అయ్యింది.

నెంబర్ 303ని కలుసుకొని "ఇక మీదట నీకు నమాజ్‌కు అవకాశం లేదు. నాకు ఏ మాత్రం అవకాశం ఉన్నా ఎప్పటికైనా నిన్ను ఈ జైలు గోడల్నించి విడుదల చేయించగలనని" చెప్పి వెళ్లిపోతుంటే "సార్ నా మాట వినాలి. మీరు ఏకాంతం



## సల్మాన్ శకం అంతరించిపోనుందా?

'లవ్, సూర్యవంశీ' చిత్రాలు అట్టర్ ఫ్లాప్ అవడంతో సల్మాన్ ఖాన్ శకం అంతరించిపోవడం ప్రారంభమైందని చెప్పొచ్చు. చాలా మంది నిర్మాతలు సల్మాన్‌ఖాన్‌ని పక్కనపెట్టేసి, 'ఫూల్ ఔర్ కాంటే' అజ్జయ్ దేవ్‌గణ్ వెంటపడుతున్నారు.

కావాలి'' అన్నాడు.

''నేనే యూసఫ్, యాకూబ్‌లను మసీదు వెనుక చంపేసాను'' అని మెల్లగా చెప్పాడు నెంబర్ 303 ఏకాంత ప్రదేశంలో.

అదిరిపడ్డాడు సూపరిండెంట్.

''నా భార్యను అనుమానంగా చెరచి చంపి ఆ హత్య నా మీదకు నెట్టి నన్ను జైలులో కూర్చోబెట్టారు ఆ ఇద్దరు. ప్రతీకారం తీర్చుకున్నాను''

''మరి పిస్తోలు నీకెక్కడిది?''

ఆ కథనాన్ని నెంబర్ 303 మొత్తం వివరించాడు.




''మీ మీద దాడి ఖైదీలు వేసినపుడు పోలీసు కాల్పుల్లో ఇద్దరు మరణించారు. ఆ ఇద్దరు సాధారణ ఖైదీలు. కానీ, వారికి బదులు యావజ్జీవ శిక్ష విధింపబడే ఇద్దరి పేర్లను ఖైదీలందరూ చెప్పారు. వారిని తప్పిద్దామనే ఆ మరుసటి నెలలో వారు విడుదలయి వెళ్లారు. మీరు బాగా గుర్తుకు తెచ్చుకోండి. మిమ్మల్ని రక్షించినందుకు నాపైన

మాత్రం ఉంచి చనిపోయిన ఖైదీల పేర్లు నాకు అడిగే రాసుకున్నారు మీరు. ఆ జైల్లోపడ్డ టాప్ క్రిమినల్స్ ముందు అనుకున్న ప్రకారం నమాజ్‌కు వెళ్లేనాకు పిస్తోలు ఇచ్చారు. దాన్ని ఆ ఆవరణలో పాతి పెట్టి రెండు సార్లు వాడాను. పైగా నాపై మొదటి హత్య తరువాత పిస్తోలు నాతో తెచ్చి నా సెల్‌లో నీళ్లకూజా క్రింద ఇసుకులో దాచాను' ఇదిగోండి అని బొడ్లోంచి తీసి ఇచ్చాడు.

సూపరిరెడెంట్ అయోమయంలో పడ్డాడు. వెంటనే పిస్తోలు తీసుకుని జేబులో వేసుకుని ''మరి నీ భార్య ముగ్గురితో వ్యభిచరించగా చంపానన్నావు. ఆ మూడవవాడు నీకు దొరికలేదా?''

అప్పుడు ముగ్గురు అని తప్పు చెప్పాను. వాస్తవానికి ఇద్ద . చివరకా ఇక నాకెవరిపై పగ ప్రతీకారం లేదు. నేను సంతోషంగా హాయిగాఉన్నాను నా చివరి కోరిక నా నేత్రాలు, మూత్రపిండాలు దానం చేయాలి అని ఉంది'' చెప్పి ముగించాడు 303.

సూపరిండెంట్ మౌనంగా అక్కణ్ణించి కదిలాడు. పెదవి విప్పితే తనకు ప్రమాదం. ఖైదీని వెలుపలికి తీసుకువెళ్లడం అత్యంత నేరం... అయితే 1979 జూన్‌లో ప్రమాదవశాత్తు సూపరిండెంట్ మృత్యువుకు దగ్గరయ్యాడు. అప్పుడు తన స్వీయచరిత్ర బయట పెట్టి కన్ను మూసాడు. ఆపైన నెంబర్ 303పై మరల చార్జిషీటు మోపబడింది. న్యాయస్థానం హంతకుడిగా గుర్తించాక కేసు కొట్టివేసింది.

●